


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 4 జులై 2025 - పేజీలు 8






# ల్యాండ్ పూలింగ్
# విధివిధానాలు జారీ చేసిన సర్కార్..!

- మలి విడత భూ సేకరణ నిబంధనలు విడుదల
- విమానాశ్రయం, నౌకాశ్రయం, రైల్వే లైనుకు భూములు కేటాయింపు
- నిబంధనల మేరకు నివాస, రెసిడెన్షియల్, కమర్షియల్ స్థలాలు రైతులకు కేటాయింపు
- 2025 ఉత్తర్వులుగా ప్రభుత్వం ఆదేశాలు జారీ

అమరావతి రాజధానిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం విధివిధానాలను ఖరారు చేసినట్లు తెలిసింది. ఎక్కడా తేడాలు, ఆరోపణలు రాకుండా ఈసారి రైతుల వద్ద నుండి భూవి సేకరించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నిబంధనలను 2025 ఉత్తర్వులుగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అమరావతిలో విమానాశ్రయం, రైల్వే లైన్, నౌకాశ్రయం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఈసారి ప్రభుత్వం భూములు కేటాయిస్తుంది. అందులో భాగంగా 217 చదరపు కిలోమీటర్ల పరిధిలోని రాజధానికి మినహా. మిగతా సి ఆర్ డి ఏ ప్రాంతం మొత్తానికి ఈ నిబంధనలు వర్తిస్తాయని ఉత్తర్వులలో వెల్లడించింది. 2014లో ప్రకటించిన భూసేకరణ నిబంధనలనే సి ఆర్ డి ఏ ప్రాంతానికి దాదాపు వర్తింప చేస్తున్నారు. పట్టా భూములకు మెట్ట భూములయితే అభివృద్ధి చేసి ఎకరానికి 1000 గజాల నివాస 250 చదరపు గజాల వాణిజ్య ప్లాంట్ కేటాయించాలని నిర్ణయించారు. జరీబులకు ప్రతి ఎకరానికి 1000 చదరపు గజాల. రెసిడెన్షియల్, 450 చదరపు గజాల వాణిజ్య స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. అసైన్డ్ భూములను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న రైతులకు నిబంధనల ప్రకారం స్థలాలు కేటాయిస్తారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

రాజధాని అమరావతికి అనుబంధంగా విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వే లైన్లు వంటి కీలకమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు సీఆర్‌డీఏ పరిధిలో రాబోయే రోజుల్లో చేయబోయే భూసమీకరణకు సంబంధించిన నిబంధనల్ని సర్కార్ విడుదల చేసింది. ఇందులో భాగంగా 217 చదరపుకిలోమీటర్ల పరిధిలోని రాజధానికి మినహా, మిగతా సీఆర్?డీఏ ప్రాంతం మొత్తానికి వర్తిస్తాయి. 2014లో ప్రకటించిన భూసమీకరణ నిబంధనల్నే దాదాపుగా సీఆర్?డీఏ ప్రాంతానికీ వర్తింపజేస్తున్నారు. 28 గ్రామాల ప్రజలకు అమలు చేసిన ప్యాకేజీనే భవిష్యత్‌లో భూసమీకరణలో భూములిచ్చే రైతులకూ దాదాపుగా వర్తింపజేయబోతున్నారు. పట్టా భూములకు మెట్ట భూములైతే అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో ప్రతి ఎకరానికి 1000 గజాల నివాస, 250 చదరపు గజాల వాణిజ్య ప్లాట్ చొప్పున ఇస్తారు. జరీబు భూములకు ప్రతి ఎకరానికి 1000 చదరపు గజాల రెసిడెన్షియల్, 450 చదరపు

మిగతా 3వ పేజీలో







# ప్రభుత్వ పథకాలతో రైతులకు రెట్టింపు ఆదాయం

### జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

నరసరావుపేట మేజర్ న్యూస్

వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అందించే పథకాలను వినియోగించుకుని రైతులు రెట్టింపు ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం అందించే పంటలను రైతులు సాగు చేయాలన్నారు. సబ్సిడీలో అందించే సూక్ష్మ సేద్యం పరికరాల ద్వారా ఎరువుల వినియోగం, నీటి వినియోగం పొలంలో ప్రతి అంగుళం న్యాయంగా జరుగుతుందన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో పదివేల ఎకరాల సూక్ష్మ సేద్య పరికరాల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నరసరావు పేట, రొంపిచర్ల మండలాల్లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఉద్యాన పంటపొలాల పరిశీలన చేశారు. రొంపిచర్ల మండలంలోని అన్నవరం గ్రామంలో లింగయ్య చౌదరి రైతు జామతోటలో డ్రిప్పు సేద్యం పరికరాల పని తీరును పరిశీలించారు. భూగర్భ జల శాఖ వారు అమర్చే ఫ్లో మీటర్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పొలంలో ఎన్ని లీటర్ల నీటి వినియోగం జరుగుతోందో తెలుసుకునే అవకాశం ఏర్పడిందని రైతు లింగయ్య తెలిపారు.

### ప్రతిష్ఠాత్మకంగా తొలి ఏకాదశి
# తిరునాళ్లను నిర్వహిద్దాం

### వినుకొండ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు వెల్లడి



**వినుకొండ మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి సందర్భంగా ఈనెల 6వ తేదీన జరగబోవు శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ల పురస్కరించుకొని వినుకొండ మునిసిపల్ కౌన్సిల్ హాల్లో ఆర్డీవో మధులత అధ్యక్షతన జరిగిన అధికారుల సమీక్ష సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు మరియు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వినుకొండ ప్రాంతంతోపాటు, అనేక జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తిరుణాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగేశ్వరరావు మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక చెంచుపేటలోని ఎన్జీవోస్ కార్యాలయం ఆవరణములో భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెనాలి టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార ఇవ్వటానికి ముందుకు వచ్చిన కృపా సత్య మినిస్ట్రీస్ సేవలను అభినందించారు. క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు ప్రివెన్షన్ థెరఫీ అందించారు. క్షయవ్యాధి గ్రస్తులు మందులతో పాటు దాతలు ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన కుటుంబ సభ్యులకు క్షయ వ్యాధి రాకుండా కాపాడవచ్చు అన్నారు. కృపా సత్య మినిస్ట్రీస్ ఫౌండర్ పాస్టర్ టైటస్ మాట్లాడుతూ భారత క్రైస్తవ దినోత్సవ సందర్భంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో కృపా సత్య మినిస్ట్రీస్ ద్వారా వృద్ధులకు వికలాంగులకు లెప్రసీ హెచ్ఐవి వాళ్లకు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగానే 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కృపా సత్య మినిస్ట్రీస్ ప్రతినిధులు ప్రవీణ్ పాల్, గోవింద్, శిరీష, జ్యోతిర్మయి, తెనాలి టిబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ ల్యాబ్ సూపర్వైజర్ లక్ష్మి టి బి హెచ్ వి దిలీప్ కుమార్ క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత..

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సంజీవయ్య నగర్ నుంచి అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న వైనం. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులు పోలీసులు అరెస్ట్. చేశారు. వీరిలో వెంకటేశ్వర్లు అంజిబాబు ఏడుకొండలు. అనేవారు ఉన్నారు. పోలీసులు వీరిని విచారిస్తున్నారు. నిందితులు మూడు వాహనాల్లో తరలిస్తుండగా ఈ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నట్లు చెప్పారు. అక్రమంగా తరలిస్తున్న మూడు వాహనాలు సీజ్. చేశారు. సంజీవయ్య నగర్ నుంచి బియ్యం కాకినాడ పోర్ట్.లేదా నెల్లూరు పోర్ట్కి తరలిస్తున్నారా. అరే కోణంలో పోలీసులు విచారణ. జరుపుతున్నారు ఇప్పటికే అక్రమ రేషన్ బియ్యం వ్యవహారంలో ప్రభుత్వం చాలా సీరియస్గా ఉంది. పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం రేషన్ షాపులకు తరలిస్తారా? గోడౌన్కీ పంపుతారా దానిపై అధికారులతో చర్చిస్తున్నారు. ఈ బియ్యాన్ని ఎవరు తరలిస్తున్నారు? ఎక్కడి నుంచి వస్తున్నాయి అనే దానిపై.పూర్తి సమాచారం. తెలియాల్సి ఉంది. సహకార సంఘాల బలోపేతంతోనే ఆర్థిక అభివృద్ధి:

## సహకార సంఘాల బలోపేతంతోనే ఆర్థిక అభివృద్ధి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** సహకార సంఘాలు బలోపేతంగా ఉంటేనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంద గలుగుతారని పల్నాడు జిల్లా సహకార శాఖ అధికారి ఎం.నాగ రాజు అన్నారు. మండల కేంద్రమైన నాదెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగరాజు మాట్లాడుతూ రైతులకు రుణాలు మంజూరు చేయడంలో సహకార సంఘాలు ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు . ఇచ్చిన రుణాన్ని సకాలంలో చెల్లించడం ద్వారా రైతులు తమ సంఘాల హార్దిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులు తాము సంపాదించిన సొమ్మును సహకార సంఘాల్లో డిపాజిట్ చేస్తే అధిక వడ్డీ లభిస్తుందని రైతులకు సూచించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ కె . తిరుపతయ్య మాట్లాడుతూ సంఘాలలో అక్రమాలకు తావు లేకుండా కంప్యూటరీకరణ చేయటం జరిగింది అన్నారు. మోడల్ ఆడిట్ ద్వారా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. సంఘాల అభివృద్ధికి రైతులు తమ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కో.ఆపరేటివ్ అధికారి ఎస్ చిన రామిరెడ్డి మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితి ప్రపంచ ఆర్థిక మాంద్యం నుంచి బయట పడాలంటే సహకార సంఘాల ను బలోపేతం చేయాలని ప్రతి ఒక్కరూ సహకార సంఘం లో సభ్యులుగా ఉండి ఆర్థిక క్రమశిక్షణ కలిగి అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించారని, జూలై నెల మొదటి శనివారం ను అంతర్జాతీయ సహకార దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు.సమావేశం అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.అధికారులు నాదెండ్ల పిఏసిఎస్ నిర్వహిస్తున్న జెనరిక్ మెడికల్ షాపు ను సందర్శించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో పర్సన్ ఇంచార్జి సిహెచ్ స్వరూప, మాజీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, నాదెండ్ల, గణపవరం సీఈవోలు సిహెచ్ ధనలక్ష్మి , పీ లక్ష్మయ్య , రైతులు పాల్గొన్నారు.

# రోడ్లపై వ్యర్ధాలు వేసే వారికి అవగాహన కల్పించండి

### అధికారులను ఆదేశించిన కమిషనర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లమీద వ్యర్థాలు వేసే ప్రాంతాల్లో ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు స్థానిక ప్రజలకు అవగాహన కల్గించాలని, అనంతరం కూడా రోడ్ల మీద వేస్తే అపరాధ రుసుం విధించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ సుద్దపల్లి డొంక, పాత గుంటూరు, బాలాజీ నగర్, పొన్నూరు రోడ్, కెవిపి కాలనీ మెయిన్ రోడ్, జాతీయ రహదారి వెంబడి పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనుల మెరుగుదలకు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ



అనేక ప్రాంతాల్లో డంపింగ్ పాయింట్స్ ఉంటున్నాయన్నారు. డంపింగ్ పాయింట్స్ ఉండే ప్రాంతాల్లో ప్రజలు రోడ్ల మీద వ్యర్థాలు వేయకూడదని, నూరు శాతం ఇంటికి ప్రజారోగ్య కార్మికులు వచ్చి తీసుకుంటారని శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు బృందంగా వెళ్లి అవగాహన కల్గించాలన్నారు. ఆయా పాయింట్స్ దగ్గర ప్రజారోగ్య కార్మికులను కొంత కాలం కేటాయించి, ప్రజలు వ్యర్థాలను వేయకుండా అడ్డుకోవాలన్నారు. అలాగే జాతీయ రహదారి వెంబడి కూడా కొబ్బరి బోండాలు, నిర్మాణ వ్యర్థాలు వేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా వ్యవహరించే వారిపై అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. అలాగే సుద్దపల్లి డొంక రోడ్ లో పేడని రోడ్ల మీద వేసేవారిని అడ్డుకోవాలన్నారు. అలాగే సచివాలయాల వారీగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా మైక్రో ప్లాన్ ప్రకారం శానిటేషన్ కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. కార్మికులు ఉదయం ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం డ్రైన్ల శుభ్రం చేయాలన్నారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెకానిక్ల కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు

### అందరూ కలిసి వస్తే సహకారం అందిస్తా - మెకానిక్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మెకానిక్ల కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, దీని కోసం తాను పూర్తి సహకారం అందిస్తానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు.. మెకానిక్ డే సందర్భంగా టూవీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో గురువారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల జీవన భద్రత, గౌరవం, సమానత్వం కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో మెకానిక్ లతో అనుసంధానమై ఉంటుందని చెప్పారు. నేటి సమాజంలో ప్రతి ఇంట్లో టూ వీలర్ వాహనాలు ఉంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా టూవీలర్స్ కూడా ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాలని సూచించారు. బీఎస్ 6 పై అపోహలు మానుకోవాలని చెప్పారు. దీనిపై మెకానిక్ లు అవగాహన తెలుసుకోవాలని, అప్పుడు వృత్తి ప్రగతి బాగుంటుందని తెలిపారు. ఇప్పుడు



ఎలక్ట్రికల్, బ్యాటరీ వాహనాలు వస్తున్నాయని, వీటిపై నైపుణ్యం సాధించాలని సూచించారు. తన గెలుపులో మెకానిక్ లు ప్రధాన పాత్ర పోషించారని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తానని తెలిపారు. మెకానిక్ రంగం ఒక సముద్రంలాంటిందని, ఇందులో ఎప్పుడూ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వెల్లడించారు. మెకానిక్ లు తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, దీనికి తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా సీఎం చంద్రబాబు నాయుడు చదివిస్తున్నారని, దీని కోసం తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు అందించారని చెప్పారు. వైద్య రంగంలోనూ పేదలకు చేయూత అందిస్తున్నామని తెలిపారు. కేవలం ఎనిమిది నెలల కాలంలో రూ. 2.50 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బెల్ల వెంకటేశ్వర్లు, అన్వర్, జబి, పిచ్చిరెడ్డి, శైలజ, వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ ఆసిఫ్ అలీ, స్టేట్ ట్రెజరర్ జుబేర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఈపా, జిల్లా వైస్ ప్రెసిడెంట్ 2 రామకృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ గౌస్ మొహిద్దీన్, టౌన్ సెక్రటరీ వీరాంజనేయులు, బుడే సాహెబ్, భాషా మల్లికార్జునరావు, అస్లాం, కయురుద్దీన్, భాషా పల్సర్, కుమార్, పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడు ఇప్పటికైనా తప్పుడు మాటలు మానుకోవాలి

### జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు విమర్శ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు గురువారం అమరావతి రోడ్ లో ఉన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 18వ తేదీన పరామర్శ పేరిట వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గుంటూరు జిల్లాలో ముగ్గురు చావుకి కారణమైన విషయం మనందరికీ తెలిసిందే. అందులో సింగయ్య అనే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కార్ కింద పడి చనిపోయిన విషయం రాష్ట్ర ప్రజలందరూ కూడా చూశారు. కానీ నిన్నటి రోజున అనగా జూలై 2వ తేదీన సంఘటన జరిగిన సుమారు 14 రోజులకి సింగయ్య కుటుంబానికి పరామర్శ పేరుతో ఆయన ప్యాలెస్ కి పిలిపించుకొని కొత్త కథకు తెర తీశారు. ఆ కథని జగన్మోహన్ రెడ్డి కరపత్రిక అయిన సాక్షి పేపర్లో పెద్ద వార్తగా రాసి అక్కడ ఏదో జరిగిపోయింది అని అసలు జగన్మోహన్ రెడ్డి తప్పే లేదని రాష్ట్ర ప్రజలందరికీ చూపించే ఒక పిచ్చి ప్రయత్నం చేశారని అన్నారు. కానీ జగన్ మాటలు గాని, సాక్షిలో రాసే రాతలు గాని రాష్ట్ర ప్రజలెవరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అలాగే సింగయ్య మృతి విషయంలో ఫిర్యాదు ధారైన వాళ్ళ భార్యను ముద్దాయిగా ఉన్న జగన్ ఇంటికి పిలిపించుకొని ఏ విధంగా మాట్లాడారని ప్రశ్నించారు. పిలిపించుకోవడమే కాకుండా ఆవిడ బెదిరించి లేదా ప్రలోభ పెట్టి కొత్త కథ ఆవిడ చేత చెప్పించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు అందులో వారు రాస్తూ ప్రాథమిక ఆధారాలు లేకుండా 105 సెక్షన్ కింద కేసు నమోదు చేయటం జడ్జిగారు తప్పు పట్టినట్టుగా అందులో రాశారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని, గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. అలాగే తమ ప్రభుత్వం వస్తుందని పగటి కలలు కంటున్నారని, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పినట్లు వైసిపి రావట్లేదు రానివ్వం అనే మాట నిజమై తీరుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా జనసేన పార్టీకి, కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. అలాగే జనసేన పార్టీ నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ కనీస అవగాహనతో రాజకీయాలు చేయాలని, ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే కూర్చోబెట్టాల్సిన స్థానంలో కూర్చోబెడతారని, ఇప్పటికే ఆ పని చేసినప్పటికీ వైసిపి వాళ్ళకి కనువిప్పు కలగట్లేదని అన్నారు. ఇప్పటికైనా వైసిపి ఏదైతే ప్రతిపక్ష హోదా కావాలని కోరుకుంటుందో, వారు ఆ పాత్రకు అర్హులైన విధంగా ఏ మాత్రం కూడా ప్రవర్తించడం లేదని తెలియజేశారు. కనీసం ఇప్పటికైనా చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ మీద అవగాహన తెచ్చుకొని ప్రవర్తిస్తే అది వారికి వారి పార్టీకి కూడా మంచిదని సూచించారు. రాష్ట్ర ప్రజలు ఎవరూ కూడా జగన్మోహన్ రెడ్డి గారు చేసిన విధ్వంసాన్ని మర్చిపోలేదని, ఆయనను నమ్మే పరిస్థితి లేదని అలాగే సాక్షి వైసిపి కరపత్రిక అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.

# ఏఐ - నేటి అవసరంగా మారిపోయింది

## ఏపీఎస్ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది భవిష్యత్‌ను మలచే సాధనం మాత్రమే కాదు, నేటి అవసరంగా మారిపోయిందని ఏపీఎస్–ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు అన్నారు. విద్యార్థులు ఏ విభాగంలో ఉన్నా ఏఐపై ప్రాథమిక అవగాహన ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ అకడమిక్స్, అస్సెస్‌మెంట్, అవార్డ్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్ ఆధ్వర్యంలో "ఇంటరాక్టివ్ సెషన్ ఆన్ ఏఐ - ఫోకస్డ్ యూనివర్సిటీ" అనే అంశంపై యూనివర్సిటీలోని ఆయా విభాగాల డీన్స్, డైరెక్టర్స్, విభాగాధిపతులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్–ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాముఖ్యత దినదినాభివృద్ధి చెందుతోం దన్నారు. పరిశ్రమలే కాదు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, న్యాయవ్యవస్థ, ప్రజాసేవ వంటి అన్ని రంగాల్లో ఏఐ విస్తృతంగా విస్తరిస్తోందన్నారు. అందుకు అనుగుణంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న కోర్సులు విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిం చడమే కాకుండా, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని సిద్ధం చేయడం చాలా మంచి విషయమన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఈ కోర్సులు ఇంటర్ డిసిప్లినరీ యాక్సెస్ కలిగించే విధంగా రూపొందిండడం వలన విద్యార్థులను కేవలం ఉద్యోగం కోసం కాక, పరిశోధన మరియు ఆవిష్కరణ దిశగా నడిపించే మార్గంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక ఏఐ సహాయంతో వైద్యరంగంలో డయాగ్నొస్టిక్స్, వైద్య పరికరాల విశ్లేషణ, రోగి డేటా విశ్లేషణ చేయవచ్చు న్నారు. వ్యవసాయంలో పంటల పరిస్థితుల అధ్యయనం, డ్రోన్‌లు ఆధారంగా పర్యవేక్షణ చేయవచ్చున్నారు. వాణిజ్య రంగంలో కస్టమర్ బిహేవియర్ విశ్లేషణ, డేటా డ్రివెన్ మార్కెటింగ్‌ను అంచనా వేయవచ్చని తెలియజేసారు. కార్యక్ర మానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ మద్రాస్ పూర్వ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎన్. శివ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా విధానాలను పూర్తి స్థాయిలో డేటా ఆధారంగా రూపుదిద్దడం, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు తగిన విధంగా అభ్యాసాన్ని మలచడం మరియు విద్యాసంస్థల నిర్వహణలో ఏఐ వినియోగంపై అధ్యాపకులు దృష్టి సారించాలన్నారు. ఏఐ, డేటా సైన్స్, మరియు డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యత దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను కొత్త సామర్థ్యాలతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యా, పరిశోధన, పరిశ్రమల మధ్య గల వ్యత్యాసాలను తగ్గించడానికి యూనివర్సిటీల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐతో కలసి క్వాంటం టెక్నాలజీస్ విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయని వివరించారు. పరిశ్రమల అభివృద్ధిలో కీలకమైన సిస్టమ్స్ ఇంజినీరింగ్‌కి ఏఐ అనుసంధానం ఎలా ఉండాలో స్పష్టంగా వివరించారు. క్లిష్టమైన సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయడం, నిర్వహించడం, మరియు విశ్లేషణ చేయడంలో ఏఐ ఎలా తోడ్పడగలదో వివరించారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమ, అభ్యాస, పరిశోధన వంటి అన్ని రంగాలలో ఏఐని సమగ్రంగా ఎలా అనుసంధించాలి అనే అంశంపై చర్చించారు. మౌలిక సదుపాయాలు, శిక్షణ, మరియు విధానాలను ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ అభివృద్ధి, సంక్షేమం అందించడమే ప్రభుత్వ ధ్యేయం!



- **సుపరిపాలనలో తొలి అడుగు సంతృప్తికరం**
- **వెల్దుర్తిలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు %-% ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.., ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమం గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం, దోపిడి, దౌర్జన్యాలను, జరిగిన ఆర్థిక ధ్వంసం వంటి వాటిని అధిగమించి, సీఎం చంద్రబాబు ఏ విధంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారో చెప్పుకొచ్చారు.

**గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు గుర్తించండి..!**

వెల్దుర్తి మండల కేంద్రంలో జరగవల్సిన అభివృద్ధి పనులను గుర్తించి నివేదిక తయారు చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి సూచించారు. రోడ్లు, తాగునీరు, ప్రభుత్వ భవనాలు వంటి నూతన నిర్మాణాలపై ఆరా తీశారు. అలానే ప్రజలకు అందుతున్న సంక్షేమం గురించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, పక్కా ఇల్లు వంటివి అర్హులైన ప్రతిఒక్కరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలు సమస్యలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గడప తొక్కకూడదని, ప్రభుత్వ కార్యాలయాల్లోనే అవి పరిష్కారం కావాలని సూచించారు.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే అసంతృప్తి..!**

వెల్దుర్తి మండల విద్యుత్ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే జూలకంటి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెల్దుర్తి గ్రామంలో కుమ్మరివీధిలో పర్యటిస్తున్న ఆయనకు విద్యుత్ అధికారులపై స్థానికులు ఫిర్యాదు చేశారు. విద్యుత్ తీగలు కింది సాగి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని.., సమస్యపై అధికారులకు చెప్పినా.., పట్టించుకోవడం లేదని వాపోయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ ఏఈ డ్యానియేల్ సూరజ్ కు నేరుగా ఫోన్ చేసి.., సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా వినతులపై జవాబుదారీతనంతో వ్యవహరించి, సమస్యను పరిష్కరించకుంటే ఎలా అని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలానే కేపీగూడెంలో కూడా ఇదే గా సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వర్షకాలంలో ఎటువంటి ప్రాణ నష్టం జరకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మీపై లేదా అని ప్రశ్నించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కోర్టు కేసులను సత్వరమే పరిష్కరించేలా చర్య తీసుకోండి

## సంబంధిత శాఖల అధికారులకు కమిషనర్ ఆదేశం

**గుంటూరు నగరపాలక సంస్థ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో విభాగాల వారీగా కోర్ట్ కేసుల పరిష్కారంపై విభాగాధిపతులు, సూపరిండెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో కోర్ట్ కేసుల పురోగతి, పెండింగ్ అంశాలపై విభాగాధిపతులు, సూపరిం డెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత విభాగాల వారీగా ఉన్న కేసులు, తీర్పు వచ్చిన కేసులు, పెండింగ్, కంటేమ్ప్ట్ వివరాలు తీసుకొని, మాట్లాడుతూ వివిధ అంశాలపై ఆయా సంస్థలు, వ్యక్తులు ఫైల్ చేసిన కోర్ట్ కేసుల్లో ఎక్కువ శాతం పట్టణ ప్రణాళిక, ఇంజి నీరింగ్ విభాగాలకు సంబంధించినవే అధికంగా ఉన్నాయన్నారు. ఇక నుండి ప్రతి గురువారం కేసుల పురోగతిపై సమీక్ష చేస్తామని, రోజువారి నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వం రావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఒహెచ్ డాక్టర్ అమృతం, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, మేనేజర్ బాలాజీ బాష, విభాగాల సూపరిండెంట్లు పాల్గొన్నారు.

# ల్యాండ్ పూలింగ్ - విధివిధానాలు జారీ చేసిన సర్కార్..!

(మొదటి పేజీ తరువాయి)

గజాల కమర్షియల్ స్థలాలు ఇవ్వనున్నారు. వివిధ కేటగిరీల అసైన్డ్ భూములకు, అభ్యంతరంలేని, అభ్యంతరకర ప్రభుత్వ భూముల్ని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నవారికి కేటగిరీల వారీగా వేర్వేరు ప్యాకేజీలు ప్రకటించారు. తొలి సంవత్సరం మెట్ట భూములకు ఎకరానికి రూ.30 వేలు, జరీబు భూములకు ఎకరానికి రూ.50 వేల చొప్పున కౌలు చెల్లిస్తారు. మరుసటి ఏడాది నుంచి ఏటా 10 శాతం చొప్పున కౌలు మొత్తం పెరుగుతుంది. పట్టా భూములు, 1954 సంవత్సరానికి ముందు, ఆ తర్వాత అసైన్ చేసిన భూములు, మాజీ సైనికులు, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధుల భూములకు మాత్రమే ప్రభుత్వం కౌలు చెల్లిస్తుంది. మిగతా కేటగిరీల భూములకు కౌలు వర్తించదు. నెలకు 5 వేల చొప్పున పింఛన్? : నిమ్మ, సపోటా, జామ వంటి తోటలు ఉన్న భూములకు లక్ష చొప్పున పరిహారం చెల్లిస్తారు. ఇది ఒకసారే వర్తిస్తుంది. భూసమీకరణలో భూములు తీసుకునే గ్రామాల్లోని భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోతారు కాబట్టి వారికి నెలకు రూ.5 వేల చొప్పున పదేళ్ల పాటు సర్కార్ పింఛను చెల్లిస్తుంది. భూముల్ని రెసిడెన్షియల్ కేటగిరీలోకి మార్చుకుని, వీజీటీఎం ఉడా లేదా సీఆర్‌డీఏ లేదా డీటీసీపీ అనుమతి లేకుండా వేసిన అనధికారిక లేఅవుట్‌లలోని స్థలాలకు 65 శాతంగానీ, గరిష్ఠంగా 500 గజాలు గానీ పరిహారంగా ఇస్తారు. భూసమీకరణ నిబంధనలు అమల్లోకి వచ్చేనాటికి ఉన్న లేఅవుట్‌లకే ఇది వర్తిస్తుంది. అనుమతితో వేసిన లేవుట్‌లను భూసమీకరణ నుంచి మినహాయిస్తారు. గ్రామకంఠం, అగ్రహారం, అబాది, విలేజ్‌సైట్‌లను భూసమీకరణ నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. వాటి సరిహద్దుల్ని విలేజ్ మ్యాప్‌లు, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్‌లు, రీసెటిల్‌మెంట్ రిజిస్టర్ల ఆధారంగా నిర్ణయిస్తారు. బలహీనవర్గాల కోసం ఇళ్లు నిర్మించిన కాలనీలను భూసమీకరణ నుంచి మినహాయిస్తారు. విస్తరించిన గ్రామ కంఠాలనూ మినహాయించనున్నారు. భూసమీకరణ నిర్ణయాన్ని ప్రకటించిన తేదీ నాటికి ఉన్నవాటినే పరిగణనలోకి తీసుకుంటారు. ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్‌లు, రోవర్ల, ఇతర ఆధునిక టెక్నాలజీలతో నిర్వహించిన సర్వేల ద్వారా వాటి సరిహద్దులు నిర్ణయిస్తారు. భూసమీకరణలో భూమిలిచ్చే రైతులు ప్రస్తుతం వ్యవసాయం చేస్తూ, పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్‌డీడ్ ఉంటే కుటుంబానికి గరిష్ఠంగా లక్షన్నర వరకు వ్యవసాయ రుణాన్ని మాఫీ చేస్తారు. భూసమీకరణ పరిధిలోని గ్రామాల ప్రజలకు ఉచిత విద్య, వైద్య సదుపాయం కల్పిస్తారు. అవసరమైన చోట వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు. అక్కడి ప్రజలకు ట్రాక్టర్లు, నిర్మాణరంగానికి ఉపయోగపడే యంత్రసామగ్రి ఉంటే ప్రభుత్వం లేదా సీఆర్‌డీఏ చేపట్టే ప్రాజెక్టుల్లో వాటిని వినియోగించుకుంటారు. వారికి అద్దెచెల్లిస్తారు. ప్రైవేట్ భూముల్లోని టేకు చెట్లు నరికి, విక్రయించుకునేందుకు ట్రాన్సిట్ పర్మిషన్ జారీ చేస్తారు. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడే నాటికే పంటలు ఉంటే ఫలసాయం తీసుకునేందుకు అనుమతిస్తారు. కృష్ణా నది ఒడ్డు వెంబడి ఉన్న, 50 అడుగుల్లోపే భూగర్భ జలాలు అందుబాటులో ఉన్న, ఏడాది పొడవునా వివిధ రకాల పంటలు పండే వాటిని జరీబు భూములుగా పరిగణిస్తారు. మెట్ట భూములతో పోలిస్తే వాటి విలువ ఇప్పటికే ఎక్కువగా ఉన్నందున, ప్రభుత్వం ఎక్కువ ప్యాకేజీ ఇస్తోంది. భూములిచ్చిన రైతులకు స్థలాల్ని భూసమీకరణ తుది నోటిఫికేషన్ వెలువడిన 12 నెలలకు అప్పగిస్తారు. వాటిలో రహదారులు, విద్యుత్‌లైన్‌లు, వీధి దీపాలు, తాగునీరు, మురుగునీరు, వర్షపునీటి పారుదల వ్యవస్థలు, టెలికమ్యూనికేషన్‌లైన్‌ల ఏర్పాటు, పార్కులు, ఆటస్థలాల అభివృద్ధి, మొక్కలు పెంచడం వంటి పనులన్నీ పూర్తి చేసేందుకు మూడేళ్ల సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సి ఆర్ డి ఏ అధికారులు రెండో దఫా జరిగే ల్యాండ్ పూలింగ్ విధానంలో కచ్చితంగా నిబంధనలను పాటించాలని కూడా ఆదేశించింది. గతంలో వచ్చిన ఫిర్యాదులు ఈసారి రాకుండా జాగ్రత్త పడాలని కూడా ప్రభుత్వం సూచించింది. రైతులను ఒప్పించి, ఇబ్బంది పెట్టకుండా భూసేకరణ చేస్తామని ఇప్పటికే సీఆర్డీఏ అధికారులు ప్రకటించారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### నరసరావుపేట ఎంపీ, సత్తెనపల్లి ఎమ్మెల్యే వెల్లడి

**రాజుపాలెం, మేజర్ న్యూస్ :** రాజుపాలెం మండలం, అంచలవారిపాలెం గ్రామంలో. గురువారం.టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, ఎఫ్ సి ఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు , సత్తెనపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి లక్ష్మీనారాయణ .. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు వెళ్లి వివరించారు. అనంతరం గ్రామంలో వంగవీటి మోహన్ రంగా గారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. నాయకులు ప్రజలు ఉమ్మడిగా కలిసి పని చేసినప్పుడే సంపూర్ణమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ, అభివృద్ధిని కూడా సాధిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి అపూర్వ విజయం అందించారని, వాడికి మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు సమకూర్చుకుంటూ ముందుకు సాగుతామని చెప్పారు. ప్రతిపక్షాలు చేసి ఆరోపణలను ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో. పలువురు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయానికి రౌడీయిజానికి తేడా తెలియని జగన్: చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న జీవీ, మక్కెన రాజకీయాలకు రౌడీయిజానికి తేడా తెలియని అరాచకశక్తి జగన్ అని ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజలు ఏ హింస, దౌర్జన్యం, దాష్టీకాలను వద్దు అని తిరస్కరించారో వాటినే మళ్లీ వారిపై రుద్దాలని చూస్తున్న అతడి కుయుక్తుల పనిచేసే ప్రసక్తే లేదన్నారు. అలాంటి వ్యక్తి అసలు రాజకీయాలకే అనర్హుడని ప్రజలు పూర్తిగా తిరస్కరించే రోజులు త్వరలోనే ఉన్నాయని హెచ్చరించారు. గురువారం వినుకొండ 17వ వార్డు పరిధిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటా తిరిగారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాల లబ్దిని తెలుసుకొంటూనే, ప్రజాసమస్యలను విన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రస్తుత ప్రభుత్వం మాది' అంటూ అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం ద్వారా ఏడాది కాలంలో మౌలిక వసతులైన రహదారులు, కాలువలు వంటి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇదే సమయంలో వైకాపా అధ్యక్షుడు జగన్‌పై తీవ్రస్థాయి విరుచుకు పడ్డారు. ఇదే జగన్‌అయిదేళ్ల పాలనలో విసిగి వేసారిపోయే ప్రజలు కూటమికి 164స్థానాలతో బ్రహ్మరథం పట్టిన సంగతి అప్పుడే మరిచిపోతే ఎలా చురకలు వేశారు. జగన్ మిగిల్చిన పది లక్షల కోట్ల అప్పుల్లో కూడా ఇచ్చిన 6 హామీల్లో 5 అమలు చేయడం ఒక చరిత్ర అన్న జీవీ ఆ కారణంగానే ప్రజలంతా కూటమి ఏడాది పాలనపై ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. గంజాయి, గుట్కాలు ఎక్కడా అమ్మడం, వాడడం అన్న మాట వినిపించని స్థాయిలో వాటిపై ఉక్కుపాదం మోపుతున్నామని అలాంటి ప్రశాంత వాతావరణం చెడగొట్టడానికే జగన్ బయల్దేరినట్లు కనిపిస్తోం దన్నారు. దేశంలో రూ. 4వేల పింఛన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్న జీవీ అలా మరో రాష్ట్రం ఏదైనా ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. కానీ వైకాపా అయిదేళ్ల పాలనలో రౌడీయిజం, గూండాయిజం తప్ప ఏం ఉందని ప్రజలే ప్రశ్నిస్తున్నా రన్నారు అవన్నీ ఒకత్తయితే ఒక మాజీ సీఎం అన్న స్థాయి మరిచి జగన్ రప్పారప్పా అంటూ హింసను ప్రోత్సహిస్తున్నారని అలాంటివాటికి కాలం చెల్లిన విషయం ఇకనైనా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### క్రమం తప్పకుండా పాఠశాలకు

# హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు బహుమతులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** పాఠశాలలు ప్రారంభమైన నుండి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ధ్యేయంతో ను పట్టుదలతో విద్యార్థులు గైర్హాజరు. కాకుండా పాం శాలకు హాజరు కావడంను అభినందించదగ్గ విషయమై నప్పటికీ, విద్యార్థుల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దే క్రమంలో పాఠశాలకు వెళ్లే ఉపాధ్యాయులు సెలవులు లేకుండా పాఠశాలకు వెళ్ళినందుకు గురువారం బహుమతులను అందజేశారు.. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పించే ప్రక్రియలో ఉపాధ్యాయులు అనునిత్యం లీవ్ లేకుండా పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించేందుకుగాను, పాఠశాలను అభివృద్ధి కృషి చేసే దాత చుండూరు భాస్కరరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభాదేవి ఆధ్వర్యంలో పెన్నులను బహుకరించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు దాతకు పాఠశాల తరపున ధన్యవాదములు తెలిపారు



### నిబద్ధతగల కమ్యూనిస్టు

# పోరాటయోధుడు సురభిరాజు

▶ సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:** నిబద్ధతగల కమ్యూనిస్టుపార్టీ పోరాట యోధుడు సురభిరాజని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. చిలకలూరి పేట ఏరియా సీపీఐ కార్యవర్గ సభ్యుడు,మండలంలోని వేలూరు గ్రామ నివాసి సురభిరాజు(51)బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మరణ సమాచారం తెలుసుకున్న పార్టీనేతలు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున్న వేలూరు గ్రామానికి చేరుకున్నారు. భౌతిక కాయంపై ఎర్ర జండా కప్పి నివాళులు జోహార్ల అర్పించారు. భౌతిక కాయాన్ని సందర్శించిన ముప్పాళ్ల నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలోనూ, ప్రజల హక్కుల కోసం, సామాజిక మార్పు కోసం సురభిరాజు కృషి చేశారని, ఆయన లేని లోటు పార్టీకి తీర్చలేనిదని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ఉద్యమించటమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు. సురభిరాజు కు నివాళులు అర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, సీపీపీ జిల్లా కార్యదర్శి ఎ మారుతీవరప్రసాద్, సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, పార్టీ ఇన్‌చార్జి ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు సృజన్,నరసింహ భారతి, చౌటుపల్లి నాగేశ్వరరావు, కందిమళ్ల వెంకటేశ్వర్లు ఉన్నారు. మరోవైపు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సురభి రాజు భౌతిక కాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సాయంత్రం జరిగిన సురభిరాజు అంతిమ యాత్రలో పార్టీ నాయకులు పలువురు వెంట రాగా, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ స్వయంగా ట్రాక్టర్ నడిపి , కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే మద్దాలగిరి పై చర్యలు తీసుకోవాలి




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**
మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి తన స్పిన్నింగ్ మిల్లులకు సుమారు రూ. 42 కోట్ల పైబడి విద్యుత్ బకాయి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలనీ గురువారం పొన్నూరు రోడ్ లో ఉన్న సూపర్నేటెడ్ ఇంజనీర్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రమేష్ కార్యాలయంలో ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది షేక్ సుభాని మర్యాదపూర్వం కలిసి వినతి పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ గత సామాన్యులు తన సుమారు 1000 మొదటి నెల విద్యుత్ బిల్లును రెండో నెల కల్లా చెల్లించకపోతే విద్యుత్ అధికారులు నానా హంగామా చేసి ఫీజు తీసేస్తారని, అలాంటిది గత ప్రభుత్వంలో మద్దాలగిరి సుమారు 4 సంవత్సరాలు పైబడి తన స్పిన్నింగ్ మిల్లుకు చెందిన రెండు విద్యుత్ కనెక్షన్ పై రూ. 42 కోట్ల పైబడి విద్యుత్ బకాయిని ఉంటే అతనిపై విద్యుత్ అధికారులు ఇంతవరకు వసూలు చేయకుండా, నిర్లక్ష్యం వహించిన అధికారులపై విధుల నుంచి తొలగించి వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మద్దాలగిరికి ఫారమ్ ఏ , ఫారం బి, ఇచ్చినప్పటికీ అతను సరిగా స్పందించలేదు కావున ఫారం సి ఇచ్చి రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద విద్యుత్ విద్యుత్ బకాయిలను వసూలు చేయాలి,లేనిచో బకాయిలు చెల్లించకుండా మోసం చేయాలని ఉద్దేశపూర్వకంగా ఇప్పటికే తన పేరు మీద ఉన్న ఆస్తులను తన బినామీ పేర్లపై ఆస్తులు బదిలాయించినట్లు విశ్వసనీయ సమాచారం ఉందని తెలిపారు. బడా వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు చెల్లించకుండా ఉంటే విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం రావడంతో పాటు సామాన్య ప్రజలకు పై వివిధ ఛార్జీల రూపంలో విద్యుత్ చార్జీలు పెరుగుతాయని పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మకూడదు

▶ ఎంఈఓ విజయబాబు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలంలోని విత్తన ఎరువులు, పురుగుమందుల డీలర్స్ తో సమావేశాన్ని దుగ్గిరాల మండల వ్యవసాయ అధికార విజయబాబు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనచట్టము 1966 ప్రకారం విత్తనాలు అమ్మే విషయంలో రైతులందరికీ బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని ,అనుమతులు ఉన్నటువంటి విత్తనాలు పురుగు మందులు ఎరువులు అమ్మ వలసిందిగా సూచించారు. అనుమతి లేని విత్తనాలు నకిలీ పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ విజయబాబు ఎరువులు పురుగుమందుల డీలర్స్ సమావేశంలో పాల్గొన్నారు.

### సత్తెనపల్లిలో

# జన విజ్ఞాన వేదిక జిల్లా మహా సభలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా 18 వ మహా సభలు 5వ తేదీ శనివారం సాయంత్రం మూడు గంటలకు పట్టణంలోని ఎన్.ఎస్ కెనాల్. వర్కర్స్ యూనియన్ కార్యాలయం జరుగుతాయని జె వి వి సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు, న్యాయవాది ఎం ఏడుకొండలు తెలిపారు. ఈ మహా సభలకు పల్నాడు జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి జె వి వి జిల్లా నాయకులు హాజరవుతారని, కావున జన విజ్ఞాన వేదిక సభ్యులు ప్రతి ఒక్కరు, ప్రజలు హాజరై ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

### దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని

# జయప్రదం చేయండి : మున గోటి శ్రీనివాసరావు



**పెద్దకూరపాడు (మేజర్ న్యూస్):** జూలై 9న జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జరుగనున్న కార్యక్రమంలో దేశవ్యాప్తంగా సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నియోజవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు నాయకులు మునగోటి శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకూరపాడులో గురువారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం శతాబ్దాల కృషితో సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా మార్చినప్పటి నుంచి కార్మికుల హక్కులు క్షీణించాయని తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 17 ద్వారా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిర్వీడమైందని,ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా జీవో 17ను రద్దు చేసి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న 46,000 భీమా క్లెయిములకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పాలిట శాపమని, వాటిని రద్దు చేయాలని,జులై 9న పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తేళ్ళ ప్రసాదు,రతన్ రాజు, సుధాకర్,నాగేశ్వరరావు, యాకోబు,శేఖర్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై జరుగుతున్న దాడులు ఇంకా అమలు చేయని రక్షణ చట్టం

▸ బీసీ క్రాంతి కుమార్



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** వెనకబడిన తరగతుల( బీసీల )పై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. గుంటూరు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దాన మేరకు బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని, ఇప్పుడు ప్రభుత్వం వచ్చేసరికి రక్షణ చట్టాన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ,తక్షణమే కూటమి ప్రభుత్వం రక్షణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, దీక్షలు చెప్పడతామని క్రాంతికుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, రాష్ట్రనాయకులు రామకృష్ణ,రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు , గుంటూరు తూర్పు నియోజకవర్గ యువజన అధ్యక్షులు దొంత బ్రహ్మం , బీసీ యువనాయకులు యేటి కోటేశ్వరరావు, ప్రసన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట పరిధిలో వాహన తనిఖీలు

▸ పట్టుబడిన వాహనాలకు జరిమానా విధించిన పోలీసులు



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సీసీ ఎస్ డిఎస్పి ఏ. శివాజీ రాజు పర్యవేక్షణలో గురువారం కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నాజ్ సెంటర్ ఏరియాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీ నిర్వహించారు. వాహన తనిఖీల్లో పత్రాలు సరిగా లేని సుమారు 50 వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. స్పెషల్ డ్రైవ్ లో కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి తో పాటు ఎస్ ఐ లు రమేష్, సుబ్బారావు, హనుమంతరావు, ఏ ఎస్ ఐ రహమాన్,పాత గుంటూరు సఎస్. ఐ ఎం. సి.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పై అవగాహనా సదస్సు

▸ వెస్ట్ డిఎస్పీ కే అరవింద్






**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో గురువారం జాతీయ సేవా సంస్థ (ఎన్ ఎస్ ఎస్) తరఫున సైబర్ సెక్యూరిటీ పై అవగాహనా సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. నాగభూషణం అధ్యక్షత వహించి అతిధులను వేదిక పైకి ఆహ్వానించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన గుంటూరు వెస్ట్ డి.ఎస్.పి కె అరవింద కుమార్ మాట్లాడుతూ షేర్ మార్కెట్, లోన్ యాప్స్ వివిధ ఉపాధి రంగాలలో జరిగే మోసాలను గురించి వాటి నుంచి రక్షణ పొందటానికి తీసుకోవలసిన జాగ్రత్తల పై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. మోసాల గురించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1930 నెంబర్ కు ఫోన్ చేసినప్పుడు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఆల్కహాల్, పొగాకు, గంజాయి, మార్ఫిన్ లాంటి మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు మందులకు అలవాటు పడితే విద్యార్థుల ఆరోగ్యానికి హాని చేకూరు స్తుంది అన్నారు. గౌరవ అతిథి గా విచ్చేసిన అరండల్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆరోగ్య రాజు మాట్లాడుతూ తన అనుభవం లోని వివిధ సైబర్ క్రైమ్ లకు గురించి వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివ రించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు , కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు అతిధులకు తమ అభినందనలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పి. సీతారామయ్య, జె. శివజ్యోతి, సి. హెచ్ ప్రసాద రావు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐ - నేటి అవసరంగా మారిపోయింది

▸ ఏపీఎస్ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :**
ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది భవిష్యత్‌ను మలచే సాధనం మాత్రమే కాదు, నేటి అవసరంగా మారిపోయిందని ఏపీఎస్ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు అన్నారు. విద్యార్థులు ఏ విభాగంలో ఉన్నా ఏఐపై ప్రాథమిక అవగాహన ఉండాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ అకడమిక్స్, అస్సెస్‌మెంట్, అవార్డ్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్ ఆధ్వర్యంలో "ఇంటరాక్టివ్ సెషన్ ఆన్ ఏఐ – ఫోకస్డ్ యూనివర్సిటీ" అనే అంశంపై యూనివర్సిటీలోని ఆయా విభాగాల డీన్స్, డైరక్టర్స్, విభాగాధిపతులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్ఎస్‌డీసీ మాజీ సీఈవో, ఎండీ గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాముఖ్యత దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. పరిశ్రమలే కాదు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, న్యాయవ్యవస్థ, ప్రజాసేవ వంటి అన్ని రంగాల్లో ఏఐ విస్తృతంగా విస్తరిస్తోందన్నారు. అందుకు అనుగుణంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న కోర్సులు విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని సిద్ధం చేయడం చాలా మంచి విషయమన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఈ కోర్సులు ఇంటర్ డిసిప్లినరీ యాక్సెస్ కలిగించే విధంగా రూపొందించడం వలన విద్యార్థులను కేవలం ఉద్యోగం కోసం కాక, పరిశోధన మరియు ఆవిష్కరణ దిశగా నడిపించే మార్గంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక ఏఐ సహాయంతో వైద్యరంగంలో డయాగ్నొస్టిక్స్, వైద్య పరికరాల విశ్లేషణ, రోగి డేటా విశ్లేషణ చేయవచ్చన్నారు. వ్యవసాయంలో పంటల పరిస్థితుల అధ్యయనం, డ్రోన్‌లు ఆధారంగా పర్యవేక్షణ చేయవచ్చన్నారు. వాణిజ్య రంగంలో కస్టమర్ బిహేవియర్ విశ్లేషణ, డేటా డ్రివెన్ మార్కెటింగ్‌ను అంచనా వేయవచ్చని తెలియజేసారు.

కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ మద్రాస్ పూర్వ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎన్. శివ ప్రసాద్ మాట్లాడుతూ విద్యా విధానాలను పూర్తి స్థాయిలో డేటా ఆధారంగా రూపుదిద్దడం, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు తగిన విధంగా అభ్యాసాన్ని మలచడం మరియు విద్యాసంస్థల నిర్వహణలో ఏఐ వినియోగంపై అధ్యాపకులు దృష్టి సారించాలన్నారు. ఏఐ, డేటా సైన్స్, మరియు డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యత దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను కొత్త సామర్థ్యాలతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యా, పరిశోధన, పరిశ్రమల మధ్య గల వ్యత్యాసాలను తగ్గించడానికి యూనివర్సిటీల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏఐతో కలసి క్వాంటం టెక్నాలజీస్ విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయని వివరించారు. పరిశ్రమల అభివృద్ధిలో కీలకమైన సిస్టమ్స్ ఇంజినీరింగ్‌కి ఏఐ అనుసంధానం ఎలా ఉండాలో స్పష్టంగా వివరించారు. క్లిష్టమైన సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయడం, నిర్వహించడం, మరియు విశ్లేషణ చేయడంలో ఏఐ ఎలా తోడ్పడగలదో వివరించారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమ, అభ్యాస, పరిశోధన వంటి అన్ని రంగాలలో ఏఐని సమగ్రంగా ఎలా అనుసంధించాలి అనే అంశంపై చర్చించారు. మౌలిక సదుపాయాలు, శిక్షణ, మరియు విధానాలను ఆధునీకీకరించాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

# దొంగల ముఠాను పట్టించిన దర్గా సిబ్బంది

▸ పాత బంగారం కొంటామని మోసం చేస్తున్న దొంగల ముఠా

▸ పెదకాకాని దర్గా వద్ద ఆశ్రయం పొందుతున్న నిందితులు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పాత బంగారం కొంటామని అధిక మొత్తంలో డబ్బులు ఇస్తామని మోసాలకు పాల్పడుతూ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రాంతంలో మోసాలకు పాల్పడుతూ గుంటూరు జిల్లా పెదకాకాని బాజీ బాబా దర్గా వద్ద ఆశ్రయం పొందుతున్న దొంగల ముఠాను దర్గా సిబ్బంది చాకచక్యంగా పోలీసులకు పట్టించారు శ్రీకాళహస్తి పోలీసులు దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు నార్త్ ఇండియా కి చెందిన ఇద్దరు పురుషులు ముగ్గురు మహిళల మొత్తం ఐదుగురు ఒక టీం గా ఏర్పడి శ్రీకాళహస్తి ప్రాంతంలో ప్రజలను మోసగిస్తున్నారు పాత బంగారాన్ని కొంటామని చెప్పి బంగారం తెచ్చిన తర్వాత నోట్ల కట్ల మధ్యలో తెల్ల కాగితాలు పెట్టి వారికి అప్పజెప్పి అక్కడి నుంచి పారిపోతున్నారు ఈ విధంగా పాత బంగారం ముసుగులో అనేకమందిని ఆ ప్రాంతంలో మోసం చేశారు దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన శ్రీకాళహస్తి పోలీసులు దర్యాప్తు చేపట్టారు అక్కడ మోసాలకు పాల్పడి పెదకాకాని బాజీ బాబా దర్గా వద్ద ఆశ్రయం పొందుతున్నట్లు ఆ దొంగల ముఠా గురించి సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు గుర్తించారు దర్గాలోసిసి ఫుటేజ్ శ్రీకాళహస్తి పోలీసులు పరిశీలిస్తుండగా దర్గాలో రాత్రిపూట విధుల్లో ఉన్న షేక్ షరీఫా షేక్ నాగుల్ మీరా షేక్ ఇమ్రాన్లు విధుల్లో భాగంగా దర్గాలో రాత్రిపూట ఆశ్రయం పొందుతున్న వారి ఐడెంటి కార్డులు తనిఖీ చేస్తూ దర్గా ప్రహరీ గోడ వెనుక భాగంలో దాక్కున్న దొంగలను గుర్తించి శ్రీకాళహస్తి నుంచి వచ్చిన పోలీసులకు సమాచారం ఇచ్చారు దీంతో అప్రమత్తమైన పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకొని శ్రీకాళహస్తి తరలించారు

# ఆర్.వి.ఆర్ లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



**గుంటూరు, మేజర్ న్యూస్:** భవిష్యత్ లో నూతన ఆవిష్కరణల విషయంలో విద్యార్థుల్లో పోటీ పెరగనున్నదని, దేశ ఆర్థిక పురోగతికి వినూత్న ఆవిష్కరణలే కీలకంగా మారనున్నాయని, అందుకు తగ్గట్టు అధ్యాపక బృందం విద్యార్థులకు తగిన శిక్షణతో ప్రోత్సాహించే విధంగా తయారవ్వాలని, కర్ణాటక – నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వాధ్వాని ఫౌండేషన్ గ్లోబల్ జ్యూరీ మెంబెర్ డా. సుప్రభా కే. ఆర్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్. వి. ఆర్ & జె. సి. ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ నిధి, ఐ–టీ. బీ. ఐ, సహకారంతో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నఐడియా, డిజైన్ & ఎంట్రిప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని గురువారం నాడు డా. సుప్రభా ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ కళాశాలల నుండి అధ్యాపకబృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డా. సుప్రభా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యావేత్తలకు, పరిశోధకులకు, మరియు యువ అధ్యాపకులకు ఆవిష్కరణాత్మక ఆలోచనలు, అభివృద్ధి చెందిన డిజైన్ పద్ధతులు, మరియు స్టార్టప్ వ్యాపారాల ప్రారంభానికి అవసరమైన ఎంట్రిప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలపై లోతైన అవగాహన కల్పించారు. ఇటీవల తమ కళాశాల సందర్శనలో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఆశించిన "ప్రతి కుటుంబం నుండి ఒక ఎంట్రిప్రెన్యూర్ తయారవ్వాలి" అనే అంశం సఫలీకృతం కావాలంటే విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నూతన ఆవిష్కర్తలను ప్రోత్సహిస్తూ, స్టార్టప్ లను అభివృద్ధి చేసే భాగంలో తమ కళాశాల ఇంక్యుబేషన్ సెంటర్ రూ. 2 లక్షల నుండి – రూ. 5 లక్షల వరకు ఇగ్నిషన్ గ్రాంట్ అందిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %డ%అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాస రావు, %ఱుదీ×% ప్రధాన పరిశోధకులు డా. ఎం. వి. పి. చంద్ర శేఖర రావు, ఇన్క్యుబేషన్ మేనేజర్ డా. కె. శోభ, డా. ఆర్. హఫీజ్ బాషా, డా. సజ్జా రాధికా, వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకబృందం, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద బాలుర గుర్తింపు



**తెనాలి, మేజర్ న్యూస్ :** రైల్వే స్టేషన్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు బాలురను తెనాలి రైల్వే పోలీసులు గురువారం గుర్తించారు. వారిని విచారించగా తెనాలిలోని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులుగా గుర్తించారు. కిషోర్ బాబు (12), అభిరామ్ (13), jitendra (14) లుగా రైల్వేబ్పోలీసులు గుర్తించి ఎస్సై వేంకటాద్రికి సమాచారం అందించారు. ఎస్సై సమక్షంలో బాలురను హాస్టల్ వార్డెన్ కు జీఆర్పీ పోలీసులు అప్పగించారు. బాలురు స్కూల్ కు వెళుతున్నట్లు నమ్మించి హాస్టల్ నుండి పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

# తెనాలి రైల్వే స్టేషన్ పోలీసుల ఆకస్మిక తనిఖీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి రైల్వే స్టేషన్లో పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. డీజీపీ ఆదేశాల మేరకు ఈగల్ టీమ్ బృందం పలు రైళ్లలో సోదాలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించారు. ప్రయాణీకుల బ్యాగులను తనికీ చేశారు. ఆర్పీఎఫ్ పోలీసులు డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో ఓ బ్యాగులో గంజాయితో తయారుచేసిన చాక్లెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో గుంటూరు మహిళా పోలీస్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, తెనాలి డీఎస్పీ బి జనార్దనరావు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న టీడీపి నాయకులు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని 1 వార్డులలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు 'సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి ప్రచారం' కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా వారు ప్రజలతో మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజలకు చక్కగా తెలియజేశారు. సుపరిపాలనే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. దీనికి సంబంధించిన కరపత్రాలను వారికి అందజేశారు. అనంతరం ఆ ప్రాంతంలో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంధాలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలంలోని ముత్తనపల్లి, మునమాక గ్రామాలలో గురువారం రాష్ట్ర గ్రంధాలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శేషమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణం బిసి సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహమునందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. యేల్చూరి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ (తెనాలి )వారి సహకారంతో విద్యార్థులకు భోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తనపల్లి ఏరియా ప్రభుత్వ హాస్పటల్ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప దేశభక్తుడు, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. అతని ధైర్య సాహసాలు దేశభక్తి నేటికీ ప్రజలచే స్మరించబడుతున్నాయి. అలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ మంచి ఆహారపు అలవాట్లను కలిగి ఉండి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. పేదవాడిని గొప్పవాడుగా మార్చే శక్తి చదువుకి మాత్రమే ఉందన్నారు. కావున ప్రణాళిక బద్ధంగా చదువుకొని ముందుకు సాగాలన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వలమైన శక్తి సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి ప్రాణాలు అర్పించిన మహావీరుడు అల్లూరి సీతా రామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాస్టల్ అధికారి రత్నబాబు అధ్యక్షత వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ రమేష్, హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు శ్రీలత, అంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో దేశంలో ఏపీనే టాప్: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని వాగుల్ని ఆధునికీకరించి, వ్యవసాయానికి కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థల్ని బాగుచేయాలని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రికి విన్నవించానని, ప్రభుత్వం సకాలంలో స్పందించి వాగుల్లోని కంపచెట్లు, పూడికతీతకు రూ. 2. 50కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం చిలకలూరిపేట మండలం పసుమర్రులో పర్యటించారు. స్థానిక పశువైద్యశాలలో నట్టల నివారణ మందు.. పశుగ్రాస విత్తనాల పంపిణీ ప్రారంభించిన అనంతరం, స్వయంగా ఎక్సకవేటర్ నడిపి ఓగేరు వాగు ఆధునికీకరణ పనుల్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని.. గత పాలకులుచేసిన విధ్వంసాన్ని మర్చిపోతే ఎలాగన్న ప్రత్తిపాటి... ప్రజలు నేడు ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ కుటుంబాలతో సంతోషంగా జీవిస్తూ, హాయిగా ఉండటానికి కారణం కూటమిప్రభుత్వం చంద్రబాబు నాయకత్వమేనన్నారు. చెప్పిందిచెప్పినట్టుగా తల్లికి వందనం అమలుచేసిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని, గతపాలకుల్లా తల్లుల్ని, విద్యార్థుల్ని, ముఖ్యంగా ప్రజల్ని మోసగించలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సూపర్–6 హామీల అమల్లో ముఖ్యమైన తల్లికి వందనం అమలైందని, ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ.. వచ్చేనెలలో ఉచిత బస్సుప్రయాణం అమలు కానున్నాయన్నారు. నిరుద్యోగ భృతికూడా త్వరలోనే అమలుచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అన్నాక్యాంటీన్లు.. రోడ్లు.. డ్రైనేజ్ లు... సామాజిక భవనాలు.. ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధిపనులు కూటమిప్రభుత్వం చేసిందన్నారు. ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఆంధ్రప్రదేశ్ టాప్ లో ఉంటుందని, దరిదాపుల్లో మరే రాష్ట్రం ఉండదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మూడుపార్టీలు కలిసుండబట్టే రాష్ట్రానికి, తమకు మేలు జరుగుతుందని ప్రజలు గ్రహించాలన్నారు. 15 ఏళ్లుకూటమిప్రభుత్వం అధికారంలో ఉంటే, చివరన ఉన్నవారికి కూడా కచ్చితంగా న్యాయం జరుగుతుందని, పార్టీ అధికారంలో ఉండటం.. ప్రజలకు సేవచేయడమే గొప్ప బలమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు నాయకత్వంలో జరిగే అభివృద్ధిని చూసి తట్టుకోలేకనే వైసీపీ దుష్ప్రచారంచేస్తోందన్న ప్రత్తిపాటి, సొంత కార్యకకర్తను కారుకింద తొక్కించినవారు ప్రజలకు మేలుచేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రజలకు మంచి జరగాలంటే చంద్రబాబు నాయకత్వమే ఉండాలని, ఆయన లేకుంటే మరలా నిద్రలేని రాత్రుళ్లు గడపాల్సి వస్తుందనే ప్రత్తిపాటి స్పష్టం చేశారు. జగన్ మరోసారి గెలిచి ఉంటే ప్రజల ఆస్తులు.. భూములు అన్నీ స్వాహా అయ్యేవని, చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేయబట్టే మీ భూములు మీరుసాగు చేసుకుంటు న్నారని ప్రత్తిపాటి చెప్పారు. గతంలో అవినీతి మంత్రి గణపవరం, మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనంచేసి, అభివృద్ధి లేకుండా చేసిందన్నారు. పసుమర్రు గురించి తెలియని వారికి, గ్రామస్తుల జీవనవిధానం తెలియని వారికి గతంలో ఓట్లు వేయబట్టే నియోజకవర్గప్రజలు నష్టపోయారని ప్రత్తిపాటి తెలిపారు. మిర్చి, బర్లీ పొగాకు కొనుగోళ్లు సహా, నియోజకవర్గంలోని పలు సమస్యలపై అసెంబ్లీలో ముందు మాట్లాడింది తానేనన్న ప్రత్తిపాటి, పలు గ్రామాల సమస్యల్ని పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తున్నానని స్పష్టంచేశారు. కార్యక్రమంలో టిడిపి సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, అబ్బర్వార్ ఉషరాణి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, గంగా శ్రీను, గ్రామ నాయకులు జాలాది సుబ్బారావు, గ్రామ ప్రెసిడెంట్ కోడెల శ్రీను, సుదర్శన్, కిషోర్, షేక్ జానీ, చైతన్య, చౌదరి, రాయుడు, రఫీ, మస్తాన్ వలి, నాగుర్, మహమ్మద్ రఫీ గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పొదుపుపై దృష్టి పెట్టండి






**చేబ్రోలు, మేజర్ న్యూస్:** ప్రతి వ్యక్తి సంపాదనలో ఇరవై శాతం పొదుపు చేయడం అనేది భారతీయ రిజర్వ్ బ్యాంకు ముఖ్య ఉద్దేశ్యమని, దీనిని ప్రతి ఒక్కరూ పాటించాలని చేబ్రోలు మండల అభివృద్ధి అధికారి టి. ఊహా రాణి అన్నారు. గురువారం స్థానిక చేబ్రోలు మండల అభివృద్ధి కార్యాలయం మీటింగ్ హాలు నందు భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఖాతాదారుల అవగాహన సదస్సు) పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగడమనేది పొదుపు చేయడం ద్వారానే సాధ్యమని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ వర్క్ షాప్ కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడుతూ అంతర్జాతీయ సర్వే ప్రకారం పురుషులకంటే మహిళలు సంపాదనలో 84 శాతం పొదుపు చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ భారం ఎక్కువగా పేద మహిళలపై ఉందని అన్నారు. స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖచ్చితమైన లావాదేవీలు నడపాలని, డిఫాల్టర్ గా ఉండకూడదని, సిబిల్ స్కోర్ కలిగి బ్యాంకు ద్వారా రుణాన్ని పొంది వ్యాపారాభివృద్ధి పొందాలని అన్నారు.

స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సంధ్య మాట్లాడుతూ బ్యాంకు ద్వారా ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి సురక్ష లాంటి బీమా సౌకర్యాలను కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల అభివృద్ధి కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉమాదేవి మాట్లాడుతూ అందరూ డిజిటల్ పేమెంట్స్ అలవాటు చేసుకోవాలని, స్మార్ట్ ఫోన్ తో లాభం కంటే నష్టం ఎక్కువగా ఉందని కాబట్టి జాగ్రత్తగా వాడాలని అన్నారు. స్థానిక వెలుగు ఏపిఎం శ్రీలక్ష్మి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పొందే రుణాలు సద్వినియోగం చేసుకొని మీ కుటుంబాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని అన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీ డబ్బులకు ప్రభుత్వ బ్యాంకులో మాత్రమే భద్రత ఉంటుందని, అధిక వడ్డీలకు ఆశ పడి ప్రైవేటు బ్యాంకుల జోలికి వెళ్లకూడదని అన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ షేక్ బాజీ మాట్లాడుతూ మీరు చేసే చిన్న పొదుపు జీవితంలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రిసోర్స్ పర్సన్ తురకా మంగయ్య మాట్లాడుతూ మీ ఓటిపి లను ఇతరులకు చెప్పకుండా ఉండాలని, అత్యాశకు పోయి మోసపోకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఆంజనేయులు, లీలమ్మ, అరుణ, మాధవి మరియు మండలంలోని వివిధ గ్రామాల యానిమేటర్లు స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు మద్రాస్ ఐఐటి స్కాలర్ ప్రీతి పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల బస్సులు నడిపితే సహించేది లేదు: సంజీవ్ కుమార్

నరసరావుపేట మేజర్ న్యూస్: రాష్ట్ర రవాణా కమిషనర్ ఆదేశములు మేరకు పాఠశాలల బస్సులపై జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ పల్నాడు వారు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి జి సంజీవ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల వాహనాలు నడిపితే సహించేది లేదని ఆయన తెలిపారు తనిఖీలలో 88 పాఠశాల వాహనంలపై వివిధ ప్రదేశములలో తనిఖీలు నిర్వహించి సుమారు .3,12,920/- అపరాధ రుసుము వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతాయని ఆయన సూచించారు. ఆయన వెంట రవాణా శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


















## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :**
స్థానిక చెంచుపేటలోని ఎన్జీవోస్ కార్యాలయం ఆవరణములో భారతీయ క్రైస్తవ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తెనాలి టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార ఇవ్వటానికి ముందుకు వచ్చిన కృపా సత్య మినిస్ట్రీస్ సేవలను అభినందించారు. క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు ప్రివెన్షన్ థెరఫీ అందించారు. క్షయవ్యాధి గ్రస్తులు మందులతో పాటు దాతలు ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన కుటుంబ సభ్యులకు క్షయ వ్యాధి రాకుండా కాపాడవచ్చు అన్నారు. కృపా సత్య మినిస్ట్రీస్ ఫౌండర్ పాస్టర్ టైటస్ మాట్లాడుతూ భారత క్రైస్తవ దినోత్సవ సందర్భంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో కృపా సత్య మినిస్ట్రీస్ ద్వారా వృద్ధులకు వికలాంగులకు లెప్రసీ హెచ్ఐవి వాళ్లకు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగానే 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కృపా సత్య మినిస్ట్రీస్ ప్రతినిధులు ప్రవీణ్ పాల్, గోవింద్, శిరీష, జ్యోతిర్మయి, తెనాలి టిబి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ ల్యాబ్ సూపర్వైజర్ లక్ష్మి టి బి హెచ్ వి దిలీప్ కుమార్ క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతంతోనే ఆర్థిక అభివృద్ధి

▸ జిల్లా సహకార శాఖ అధికారి ఎం. నాగరాజు

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:**



నాదెండ్ల: సహకార సంఘాలు బలోపేతంగా ఉంటేనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంద గలుగుతారని పల్నాడు జిల్లా సహకార శాఖ అధికారి ఎం నాగరాజు అన్నారు . మండల కేంద్రమైన నాదెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగరాజు మాట్లాడుతూ రైతులకు రుణాలు మంజూరు చేయడంలో సహకార సంఘాలు ప్రథమ స్థానంలో ఉన్నాయన్నారు . ఇచ్చిన రుణాన్ని సకాలంలో చెల్లించడం ద్వారా రైతులు తమ సంఘాల హార్దిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులు తాము సంపాదించిన సొమ్మును సహకార సంఘాల్లో డిపాజిట్ చేస్తే అధిక వడ్డీ లభిస్తుందని రైతులకు సూచించారు. సహకార సంఘాలు రైతులతో పాటు ఇతర వర్గాలకు కూడా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సేవలందించేందుకు ఏర్పాటు చేసిన ఈ సంఘాలు వ్యాపార దృక్పథం కలిగి పనిచేసినప్పుడే లాభాలను గడించుకుంటాయని వివరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ కె . తిరుపతయ్య మాట్లాడుతూ సంఘాలలో అక్రమాలకు తావు లేకుండా కంప్యూటరీకరణ చేయటం జరిగింది అన్నారు. మోడల్ ఆడిట్ ద్వారా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. సంఘాల అభివృద్ధికి రైతులు తమ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కో. ఆపరేటివ్ అధికారి ఎస్ చిన రామిరెడ్డి మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితి ప్రపంచ ఆర్థిక మాంద్యం నుంచి బయట పడాలంటే సహకార సంఘాలను బలోపేతం చేయాలని ప్రతి ఒక్కరూ సహకార సంఘం లో సభ్యులుగా ఉండి ఆర్థిక క్రమశిక్షణ కలిగి అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరం గా ప్రకటించారని , జూలై నెల మొదటి శనివారం ను అంతర్జాతీయ సహకార దినోత్సవం గా ప్రకటించారని తెలిపారు. సమావేశం అనంతరం కార్యాలయ ఆవరణ లో మొక్కలు నాటారు. అధికారులు నాదెండ్ల పిఎసిఎస్ నిర్వహిస్తున్న జెనరిక్ మెడికల్ షాపు ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పర్సన్ ఇంచార్జి సి హెచ్ స్వరూప, మాజీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, నాదెండ్ల, గణపవరం సీఈవోలు సి హెచ్ ధనలక్ష్మి , పీ లక్ష్మయ్య , రైతులు పాల్గొన్నారు.

### అక్రమంగా తరలిస్తున్న
# రేషన్ బియ్యం ఆటో పట్టివేత..

- నారాకోడూరు వద్ద రేషన్ బియ్యం పట్టివేత
- నిఘా వేసి పట్టుకున్న విజిలెన్స్ అధికారులు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామం సెంటర్ వద్ద బుధవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం ఆటోను గుంటూరు విజిలెన్స్ పోలీసులు పట్టుకున్నారు. ఆటో డ్రైవర్ బొల్లెద్దు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకొని విచారించగా బాపట్ల జిల్లా అమర్తులూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన శ్యామ్ సునీల్ కొల్లూరులో రేషన్ బియ్యాన్ని లోడ్ చేయించి నారాకోడూరు తరలించాలని చెప్పాడని విచారణలో తేలింది. శ్యాం సునీల్, బుల్లెద్దు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి రేషన్ ఆటోను చేబ్రోలు పోలీస్ స్టేషన్ తరలించారు. 76 బస్తాలు రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రేషన్ బియ్యాన్ని కంపెనీ ప్యాక్ చేసి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## కూటమి ఏడాది పాలన విజయవంతం : ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సంక్షేమ కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేసిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పినపాడు 25, 24వ వార్డుల లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో సంక్షేమం గురించి సుపరిపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ మహిళా గంజాయి, మద్యం మత్తులో కొందరు యువకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బయటకు రావాలంటే భయమేస్తున్నాదని మహిళలు ఆయన వద్ద వాపోయారు. తమ ప్రాంతంలో పోలీసుల గస్తీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ఇందుకు స్పందించిన ఆయన మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం పాలనలో గంజాయి విచ్చలవిడిగా దొరికేదని తమ ప్రభుత్వ గంజాయిపై ఉక్కుపాదం మోపిందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం కమిటీ సభ్యులుమైలా కోటేశ్వరరావు,మైలా విజయకుమార్, దేశిబోయిన పోతురాజు, షేక్ నాగూర్ బాజీ, వనమా భాస్కర్, షేక్ సాదిక్, మైలా కళ్యాణ వెంకటేష్, కరేటి వేణు, తాడిబోయిన నాగేశ్వరావు, బీజేపీ నాయకులు మైలా హరికృష్ణ, తెలుగుదేశం నాయకులు మహమ్మద్ కఖుద్దూస్, జొన్నాదుల మహేష్, కేసన కోటేశ్వరరావు, ఈదర పూర్ణ చంద్ పసుపులేటి త్రిమూర్తి. నలుకుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

శు... పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# ప్రతి ఒక్కరూ పొదుపుపై దృష్టి పెట్టండి





**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి సంపాదనలో ఇరవై శాతం పొదుపు చేయడం అనేది భారతీయ రిజర్వ్ బ్యాంకు ముఖ్య ఉద్దేశ్యమని, దీనిని ప్రతి ఒక్కరూ పాటించాలని చేబ్రోలు మండల అభివృద్ధి అధికారి టి.ఊహారాణి అన్నారు. గురువారం స్థానిక చేబ్రోలు మండల అభివృద్ధి కార్యాలయం మీటింగ్ హాలు నందు భారతీయ రిజర్వు బ్యాంక్ వారి సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఖాతాదారుల అవగాహన సదస్సు) పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగడమనేది పొదుపు చేయడం ద్వారానే సాధ్యమని, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు.ఈ వర్క్ షాప్ కి అధ్యక్షత వహించిన ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ మాట్లాడుతూ అంతర్జాతీయ సర్వే ప్రకారం పురుషులకంటే మహిళలు సంపాదనలో 84 శాతం పొదుపు చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ భారం ఎక్కువగా పేద మహిళలపై ఉందని అన్నారు.స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖచ్చితమైన లావాదేవీలు నడపాలని, డిఫాల్టర్‌గా ఉండకూడదని, సిబిల్ స్కోర్ కలిగి బ్యాంకు ద్వారా రుణాన్ని పొంది వ్యాపారాభివృద్ధి పొందాలని అన్నారు. స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సంధ్య మాట్లాడుతూ బ్యాంకు ద్వారా ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి సురక్ష లాంటి బీమా సౌకర్యాలను కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మండల అభివృద్ధి కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉమాదేవి మాట్లాడుతూ అందరూ డిజిటల్ పేమెంట్స్ అలవాటు చేసుకోవాలని, స్మార్ట్ ఫోన్ తో లాభం కంటే నష్టం ఎక్కువగా ఉందని కాబట్టి జాగ్రత్తగా వాడాలని అన్నారు.స్థానిక వెలుగు ఏపిఎం శ్రీలక్ష్మి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పొందే రుణాలు సద్వినియోగం చేసుకొని మీ కుటుంబాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని అన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మీ డబ్బులకు ప్రభుత్వ బ్యాంకులో మాత్రమే భద్రత ఉంటుందని, అధిక వడ్డీలకు ఆశ పడి ప్రైవేటు బ్యాంకుల జోలికి వెళ్లకూడదని అన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ షేక్ బాజీ మాట్లాడుతూ మీరు చేసే చిన్న పొదుపు జీవితంలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రిసోర్స్ పర్సన్ తురకా మంగయ్య మాట్లాడుతూ మీ ఓటిపి లను ఇతరులకు చెప్పకుండా ఉండాలని, అత్యాశకు పోయి మోసపోకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఆంజనేయులు, లీలమ్మ, అరుణ, మాధవి మరియు మండలంలోని వివిధ గ్రామాల యానిమేటర్లు స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు మద్రాస్ ఐఐటి స్కాలర్ ప్రీతి పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేస్తాం.. అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- వాకింగ్ ట్రాక్‌ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉదయాన్నే ఆహ్లాదంతోపాటు ఆరోగ్యాన్ని అందించే వాకింగ్ ట్రాక్ కు నూతన రూపు తీసుకొస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని నల్లచెరువు వాకింగ్ ట్రాక్ ను ఉదయాన్నే ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాకింగ్ చేస్తోన్న కొందరితో మాటామంతీ కలిపారు. వాకింగ్ ట్రాక్ పరిస్థితి ఎలా ఉంది? వర్షా కాలంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు? ఎలాంటి మరమ్మతులు, సదుపాయాలు కల్పిస్తే బాగుంటుంది? అని వివరాలు అడిగి తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లచెరువు వాకింగ్ ట్రాక్ ను గతంలోనూ పరిశీలించామని తెలిపారు. ఈ ట్రాక్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళు తున్నామని వెల్లడించారు. ఇక్కడ ఆహ్లాదమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాకింగ్ ట్రాక్



నిర్మాణంతోటు పచ్చదనం, పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో పార్కుల అభివృద్ధి కోసం ముందడుగు వేశామని తెలిపారు.

**మినీ లారీ ట్రాన్స్ పోర్టు రోడ్డు పరిశీలన**

అనంతరం మినీ లారీ ట్రాన్స్ పోర్టు రోడ్డును ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ రోడ్డు గతంలో 40 అడుగులు మాత్రమే ఉండటంతో ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డును పరిశీలించి విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అనంతరం మినీ లారీ ట్రాన్స్ పోర్టు రోడ్డును ప్రస్తుతం 60 అడుగులుగా విస్తరిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి, వహీద్, కొంపల్లి మాలకొండయ్య, సాదినేని శ్రీనివాసరావు, చల్ల ఆంజనేయ ప్రసాద్, అచ్చి కిరణ్, నరేంద్ర, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌విఆర్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** భవిష్యత్‌లో నూతన ఆవిష్కరణల విషయంలో విద్యార్థుల్లో పోటీ పెరగనున్నదని, దేశ ఆర్థిక పురోగతికి వినూత్న ఆవిష్కరణలే కీలకంగా మారనున్నాయని, అందుకు తగ్గట్టు అధ్యాపక బృందం విద్యార్థులకు తగిన శిక్షణతో ప్రోత్సాహించే విధంగా తయారవ్వాలని, కర్ణాటక – నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వాద్వాని ఫౌండేషన్ గ్లోబల్ జ్యూరీ మెంబెర్ డాక్టర్ సుప్రభా కె.ఆర్.పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ నిధి, ఐ–టీ.బీ.ఐ, సహకారంతో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నఐడియా, డిజైన్ & ఎంట్రిప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని గురువారం నాడు డా. సుప్రభా ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ కళాశాలల నుండి అధ్యాపకబృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



డాక్టర్ సుప్రభా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యావేత్తలకు, పరిశోధకులకు, యువ అధ్యాపకులకు ఆవిష్కరణాత్మక ఆలోచనలు, అభివృద్ధి చెందిన డిజైన్ పద్ధతులు, మరియు స్టార్టప్ వ్యాపారాల ప్రారంభానికి అవసరమైన ఎంట్ర ప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలపై లోతైన అవగాహన కల్పించారు. ఇటీవల తమ కళాశాల సందర్శనలో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఆశించిన "ప్రతి కుటుంబం నుండి ఒక ఎంట్రిప్రెన్యూర్ తయార వ్వాలి" అనే అంశం సఫలీకృతం కావాలంటే విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నూతన ఆవిష్కర్తలను ప్రోత్సహిస్తూ, స్టార్టప్‌లనులను అభివృద్ధి చేసే భాగంలో తమ కళాశాల ఇంక్యూబేషన్ సెంటర్ రూ. 2 లక్షల నుండి – రూ. 5 లక్షల వరకు ఇగ్నిషన్ గ్రాంట్ అందిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి. శ్రీనివాస రావు, ఐటిబిఐ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎం.వి.పి. చంద్ర శేఖర రావు, ఇన్క్యూబేషన్ మేనేజర్ డాక్టర్ కె.శోభ, డా.ఆర్.హఫీజ్ బాషా, డాక్టర్ సజ్జా రాధికా, వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకబృందం, తదితరులు పాల్గొన్నారు.